క్లుప్తంగా

ఘనంగా ఉర్దూ పాఠశాల వార్షికోత్సవం

పామర్రు: స్థానిక గఫార్ సెంటర్‌లోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల 80వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కే ముస్తాఫాను ఘనంగా సన్మానించారు. గత 80 ఏళ్లుగా ఈ పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది, ఉన్నతమైన భవిష్యత్‌కు పునాదులు వేశారని పలువురు పేర్కొన్నారు. ఉపాధ్యాయులను సన్మానించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్సిల్స్, పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేశారు. మల్లంపల్లి ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు మల్లంపల్లి వెంకట్రావ్, స్థానికులు ఎండీ ఆరిఫ్ మొహుద్దీన్, జె.సాయిబాబు, జీ నాగేంద్రరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ ఇస్త్రాయేల్, సీఆర్పీ వీఎన్ ఎస్.ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెరటి తోటలను పెంచాలి

మండవల్లి: మండలంలోని పెరికెగూడెంలో ఎమ్మెల్యే డీఎన్నార్ తనయుడు దూలం శ్యామ్ సాగు చేస్తున్న స్థలంలో ప్రకృతి వ్యవసాయ డిజిటల్ సీఆర్పీ గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో కూరగాయలు, ఆకుకూరలు, తీగజాతుల విత్తనాలు మంగళవారం నాటించారు. మేనేజర్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

తోట్లవల్లూరు: మహిళలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అక్కినేని ఉమెన్స్ హాస్పిటల్ మేనేజర్ ఇబ్రహీం సూచించారు. ఆశా డే పురస్కరించుకుని అక్కినేని ఉమెన్స్ హాస్పిటల్ ఆధ్వర్యాన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్త్రీ సంబంధిత వ్యాధులపై మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. క్యాన్సర్, హైరిస్క్ ప్రెగ్నెన్సీ, పలు ఆరోగ్య సమస్యలపై ఇబ్రహీం అవగాహన కల్పించారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సాయి ప్రసన్న, ఎంపీహెచ్ఈఓ మాణిక్యం, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం

గుడివాడ టౌన్(నందివాడ): అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన ఉంటే ప్రమాదాలను ఇట్టే అరికట్టవచ్చని ఫైర్ ఆఫీసర్ జె.ఆంజనేయులు అన్నారు. నందివాడ మండలంలోని కుదరవల్లి, అరిపిరాల, ఇలపర్రు గ్రామాల సచివాలయాల్లో ఉద్యోగులకు, స్థానికులకు అగ్నిప్రమాదాల నివారణపై మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆంజనేయులు మాట్లాడుతూ అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే వాటి తీవ్రత చాలా తక్కువ ఉంటుందన్నారు. ఈ పరిస్థితుల్లో కనీస పరిజ్ఞానంతో వాటిని పూర్తిగా నివారించవచ్చన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ గమనించిన వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేస్తే ప్రమాద తీవ్రత తగ్గిపోతుందన్నారు. లీడింగ్ ఫైర్‌మ్యాన్ బి.శ్రీనివాసరావు, ఫైర్ ఆఫీస్ సిబ్బంది, సచివాలయాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుడివాడ వన్‌టౌన్ సీఐగా శ్రీనివాసరావు

గుడివాడరూరల్: గుడివాడ వన్‌టౌన్ సీఐ కె.గోవిందరాజు వీఆర్‌కు బదిలీ అయినట్లు సమాచారం. గత మూడు సంవత్సరాల రెండు నెలల నుంచి గుడివాడ వన్‌టౌన్ సీఐగా విధులు నిర్వహించారు. కాగా ఏలూరు జిల్లా ఏలూరు దిశ సీఐగా విధులు నిర్వహిస్తున్న కె.ఇంద్ర శ్రీనివాసరావు గుడివాడ వన్‌టౌన్ నూతన సీఐగా బదిలీపై రానున్నారు.



ఉత్తమ గురువులకు వందనం


పామర్రులో గురువులను సన్మానిస్తున్న మానవత సభ్యులు


పెదముత్తేవిలో సత్కారం పొందుతున్న టీచర్ రాణి


కుమ్మమూరులో గురువులను సత్కరిస్తున్న సర్పంచ్

- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
- గురువులకు సన్మానం
- ఆటల పోటీల నిర్వహణ

పామర్రు: గురుపూజోత్సవం సర్వత్రా ఘనంగా నిర్వహించారు. పామర్రు మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగానిర్వహించారు. విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతున్న గురువులు పూజ్యనీయులని పామర్రు ఎంపీడీవో వై.రామకృష్ణ అన్నారు. టీఎస్ ఆండాల్లు, పీటీ శ్రీనివాస్, దాసరి వెంకటరత్నం, వైఎస్ఎన్ ప్రసాద్, పామర్తి వెంకట నారాయణ, కట్టా శ్రీనివాసరావు, మైనేడు రాజు, కొల్లా శ్రీనివాసరావు, కొడమంచిలి రామమోహన్‌రావు లను శాలువాలతో పుష్పమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మానవత రీజియన్ చైర్మన్ పీఎంఎస్ ప్రసాద్, కార్యవర్గ ప్రతినిధులు ఎస్.త్రివిక్రమరావు, అరిగెల బాలుడు పాల్గొన్నారు.

ఆటల పోటీలు

స్థానిక అసిస్సీ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఉపాధ్యాయులచే పలు రకాల ఆటల పోటీలను నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, బ్యాడ్మింటన్ తదితర ఆటలను ఆడారు. విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్‌సునీ చాకో, పీఈటీ గ్లాడిసన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..

మండల పరిధిలోని జుఝువరం గ్రామంలో ఉషోదయ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా టీచర్స్ డే నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులను యాక్టింగ్ టీచర్స్‌గా తరగతులు నిర్వహించారు. ఉత్తమ బోధనచేసిన గురువులను ఘనంగా సన్మానించారు. హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎండీ రఫీ దంపతులకు ఘనంగా సన్మానించారు.

తోట్లవల్లూరు: మండలంలోని కుమ్మమూరు మండల పరిషత్ పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించిన మండల పరిషత్ హెచ్‌ఎం ఏ.కోటేశ్వరరావుతో పాటు మిగిలిన ఉపాధ్యాయులను కూడా సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి ఘనంగా సత్కరించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు చింతలపూడి సుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా జిల్లా అధికారుల నుంచి అవార్డు స్వీకరించిన యలమంచిలి


తాడంకి హైస్కూల్‌లో అవార్డు గ్రహీత ప్రసాద్, ఉపాధ్యాయులను సత్కరిస్తున్న పేరెంట్స్ కమిటీ


వడాలి జెడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయులకు సత్కారం

శివనాగ ప్రసాద్‌ను ఆయన పనిచేస్తున్న తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. మంగళవారం పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డు గ్రహీత ప్రసాద్, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకట రమణకుమారి, సర్పంచ్ జంపాన ధన లక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కంభపు రాంబాబు, అభివృద్ధి కమిటీ సభ్యులు యేనుగ మస్తాన్‌రావు పాల్గొన్నారు.

మండవల్లి: స్థానిక వెలుగు కార్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మంగళవారం గురుపూజోత్సవం వైభవంగా నిర్వహించారు. విద్యాశాఖ అధికారి ఎస్.రత్నసునాదం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మండలంలోని 10 మంది ఉపాధ్యాయులను మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించారు. ఎంపీయూపీ స్కూల్ పెరికెగూడెం, డి వెంకటలక్ష్మి, జి.శ్రీలక్ష్మి, ఎంపీయూపీ స్కూల్ చావలిపాడు, ఎం.మార్గరెట్ ఎంపీయూపీ స్కూల్, మూలపేట, ఆర్.రాజ్యలక్ష్మి, ఎంపీపీ స్కూల్ ఇంగిలిపాకలంక, ఎస్ సువర్ణకుమారి, ఎంపీపీ స్కూల్ ప్రత్తిపాడు, కె.రాహేలు, ఎంపీపీ స్కూల్ మండవల్లి-2, ఎం.బాలాకుమారి, ఎంపీపీ స్కూల్ ప్రత్తిపాడు, ఎ.శిరీష, ఎంపీపీ స్కూల్, నీలగిరిపట్నం, ఎం.పావని ఎంపీపీ స్కూల్, గన్నవరం, కె.వెంకటేశ్వరరావు, ఎంపీపీ స్కూల్, కాకతీయనగర్ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకోవడంతో వారిని సత్కరించారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరాబమదుర్గాప్రసాద్(రాము), ఎంపీడీఓ టీవీ వెంకటరమణ, తహసీల్దార్ కే రాజ్‌కుమార్, సర్పంచ్ మెండా ఝాన్సి, వైఎస్సార్ సీపీ నాయకులు మెండా సురేష్, సీఆర్పీలు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్ : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో గురుపూజోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. వడాలి జెడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు వీ ప్రభుదాస్ సీనియర్ ఉపాధ్యాయుడు సీహెచ్ నాగమల్లేశ్వరరావు ఇతర ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో సత్కరించి పాదాభివందనం చేశారు. ముదినేపల్లి జెడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయులు ఇనుప కుతిక సత్యనారాయణరాజు, పి.నాగరాజును విద్యార్థులు సత్కరించారు. పెదగొన్నూరు పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యార్థులు సత్కరించారు.

పెదముత్తేవి(మొవ్వ): జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్న పెదముత్తేవి శ్రీలక్ష్మీపతి స్వామి విద్యా విహార్ పాఠశాల ఉపాధ్యాయురాలు కొల్లూరి రాణిని పాఠశాలలో అభినందించారు. సామాన్య శాస్త్రవ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూ అవార్డు అందుకున్న రాణిని మంగళవారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ ముక్తేవి గౌర కృష్ణ, హెచ్‌ఎం కే మాధవి, పూర్వపు హెచ్‌ఎం కోసూరు ఆదినారాయణరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పామర్రు: స్థానిక పామర్రు లయన్స్ క్లబ్‌సేవా భవన్‌లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. పామర్రు క్లబ్ అధ్యక్షుడు పీఎంఎస్ ప్రసాద్, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ 316 డి వైస్ గవర్నర్ గద్దె శేషగిరిరావు, లయన్ జిల్లా నాయకులు కె.చంద్రశేఖర్‌రావు, తోట రమేష్, సభ్యులు లంకపల్లి శ్రీనివాసరావు, వైఎస్ఎస్ ప్రసాద్‌లు వృత్తి విద్య ఉపాధ్యాయని ఎస్.జ్యోతిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉచితంగా కట్టు మిషన్ నేర్చుకున్న విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక యలమర్రు రోడ్డులోని ఏఎస్ఎం హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఏ.పూర్ణచంద్రారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ప్రిన్సిపాల్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. అనంతరం హైస్కూల్ సీనియర్ ఉపాధ్యాయులైన సీహెచ్ సుకాంతి, హేమ, శ్రీలక్ష్మీలను, డ్రైవర్ మహారుద్రుడులను సత్కరించారు.

రోటరీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

కూచిపూడి(మొవ్వ): మండలంలోని నిష్ణాతులైన ఉపాధ్యాయులను గురుపూజోత్సవం సందర్భంగా కూచిపూడి రోటరీ క్లబ్ సభ్యులు మంగళవారం ఘనంగా సత్కరించారు. కూచిపూడిలోని రవిప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయంలో గత ఏడాది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీకాకుళపు కిషోర్‌బాబుని, బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార గ్రహీత, కూచిపూడి నాట్యాచార్యులు డాక్టర్ చింతా రవిబాలకృష్ణ, కూచిపూడి జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం ఎస్.శేషసాయిలను దుశాలువాలతో, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ముందుగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు. రోటరీ అధ్యక్ష కార్యదర్శులు కే రామాంజనేయులు, రవిబాబు, బెల్లంకొండ వెంకటేశ్వరరావు, పి.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను ఎంఈఓ జి. వెంకటేశ్వరరావు, ఎంఈఓ-2 సురేష్ అభినందించారు. మండలంలోని కుమ్మమూరు మండల పరిషత్ పాఠశాల హెచ్‌ఎం ఏ.కోటేశ్వరరావు, చాగంటిపాడు, గరికపర్రు ఎంపీయూపీఎస్ ఉపాధ్యాయులు బి.హిమకుమారి, ఎస్‌బీడీ దుర్గామల్లేశ్వరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికై జిల్లా అధికారుల నుంచి మంగళవారం సత్కారం పొందారు. అవార్డు గ్రహీతలకు ఎంఈఓలు అభినందనలు తెలిపారు.

మండవల్లి: మండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గురు పూజోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు సుధామ ఫౌండేషన్ సమకూర్చిన రూ.7 వేలు విలువగల బహుమతులను హెచ్‌ఎం.ప్రసాద్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెండా ఝాన్సి, సురేష్, ముళ్లపూడి సత్తిబాబు, ఫౌండేషన్ ప్రతినిధులు ఎస్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం


ఉపాధ్యాయులను సత్కరిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

గుడివాడ టౌన్: పట్టణంలో ఉపాధ్యాయ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. పలు స్వచ్ఛంద సంస్థలు, క్లబ్‌లు, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సత్కరించారు. స్థానిక మాంటిస్సోరి ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వి.కృష్ణకిషోర్, కార్యదర్శి సతీష్, కోశాధికారి వేణుగోపాల్, పూర్వ అధ్యక్షుడు ఏకే చటర్జీ, కొడాలి వెంకటేశ్వరరావు, వైవీ కృష్ణారావు, డాక్టర్ వల్లూరుపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఏఎన్నార్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్, పాలకవర్గం, బీఎస్ఎస్ పద్మజ, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక సిద్దార్థ ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో ఇరువురు ఉపాధ్యాయులను సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ విజయకుమార్, డైరెక్టర్ సీహెచ్ సుజాత, హెచ్‌ఎం పి.మృదుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 15 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు అర్జా ప్రసాదు, కార్యదర్శి వంగపండు బ్రహ్మజీ, కోశాధికారి చింతా రామకృష్ణ, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. తారక రామా వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జీవన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ మహ్మద్ అలీ, బొగ్గారపు తిరుపతయ్య, కె.రామకృష్ణ, కె.సాయి సుబ్రహ్మణ్యం, చిన్నం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


తోట్లవల్లూరు టీచర్లను అభినందిస్తున్న ఎంఈఓలు


కూచిపూడిలో సత్కారం పొందిన ఉపాధ్యాయులు


మండవల్లిలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న సిబ్బంది

ఓటర్ల జాబితా సవరణకు సహకరించండి

-రాజకీయ పార్టీల నేతలతో ఆర్డీఓ పద్మావతి

గుడివాడ టౌన్: గుడివాడ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమానికి రాజకీయ పార్టీలు సహకరించాలని ఆర్డీఓ పి.పద్మావతి కోరారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డోర్ టు డోర్ సర్వే 99 శాతం పూర్తయిందన్నారు. వాటిపై అభ్యంతరాలు, ఇతర సమాచారంపై చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తమకు గల సందేహాలను వివరించాలన్నారు. తుది జాబితా పూర్తయిన తరువాత తొలగింపులకు ఆస్కారం ఉండదని కొత్త ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియ అన్నారు. జాబితాలకు తుది మెరుగులు దిద్దుతున్న నేపథ్యంలో రాజకీయపార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె. ఆంజనేయులు, వైఎస్సార్ సీపీ ప్రతినిధులు కె.ఆంజనేయ ప్రసాద్, వీరిశెట్టి నరసింహరావు, టీడీపీ ప్రతినిధులు దింట్యాల రాంబాబు, పెద్ది వీరభద్రరావు, జనసేన, ఇతర పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.


పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఆర్డీఓ పద్మావతి

పోషకాహారంతో రక్తహీనత దూరం

పామర్రు: పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే రక్తహీనత ఉండదని సూపర్‌వైజర్ అనిత పేర్కొన్నారు. పోషణ్ మహా కార్యక్రమంలో భాగంగా పోషక విలువలుగల ఆహారంపై స్థానిక సాయినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం గర్భిణులకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజూ గుడ్డు, పాలు తీసుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుందన్నారు. ఎస్.శ్రీదేవి, బాలింతలు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: పౌష్టికాహారంతోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని ఉయ్యూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సెక్టార్ సూపర్‌వైజర్ సుజాత సూచించారు. పోషణ మహాలో భాగంగా స్థానిక ఎస్టీ ఏరియా అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఆకుకూరలు, పప్పు, పాలు, గుడ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ కిట్లు సుజాత అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు కోకిలారాణి, విజయ, భాగ్యం, సలోమి, మల్లీశ్వరి, రాణి, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన దీపం వెలిగించేది ఉపాధ్యాయులే..


ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

కైకలూరు: విజ్ఞానం అనే దీపాన్ని వెలిగించే మహోన్నతులు ఉపాధ్యాయులని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కొనియాడారు. కైకలూరు, కలిదిండి మండలాల్లో మంగళవారం గురుపూజోత్సవాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. కైకలూరులో ఉపాధ్యాయుడు జయరాంనాయుడు రచించిన చైతన్య ప్రతీకలు పుస్తకాన్ని ఎమ్మెల్యే అవిష్కరించారు. అధికారులు నాయకులు పాల్గొన్నారు. కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాలేజీల ప్రిన్సిపాళ్లు డాక్టరు బి.రఘునాథరెడ్డి, ఎస్.రవీంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు. స్థానిక ఎంపీయూపీ వెలమపేట పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు నంద మాల మోజేస్‌ను కైకలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం దానం ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కలిదిండి మండల ఎంఈవో పి. ప్రభాకర్‌బాబును ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కలిదిండి మండలం రాచపట్నంకు చెందిన దివ్యాంగురాలు లుక్కా మల్లీశ్వరికి సహచర విద్యార్థులు, జక్కుల విజయకుమార్ కుమార్తె ఉషశ్రీ, కుమారుడు సాయి నాగవర్ధన్ దాచుకున్న రూ.5వేలు అందజేశారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

తోట్లవల్లూరు: జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతం చేయాలని జిల్లా హౌసింగ్ ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ ఆదేశించారు. కుమ్మమూరు జగనన్న కాలనీలో మంగళవారం పర్యటించారు. ఎస్టీ లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలపై సూర్యనారాయణ ఆరా తీశారు. మొత్తం 8 మందికి ఇళ్లు మంజూరుకాగా ఐదుగురు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారని తెలిపారు. మిగిలిన లబ్ధిదారులు నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. ఆయన వెంట హౌసింగ్ ఈఈ నిరీక్షణరావు, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, సర్పంచ్ బొమ్మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఏఈఈ భవానీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూడేరు - ఐనపూరు రోడ్డు అభివృద్ధికి చర్యలు

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- ఐనపూరు, కూడేరులో గడప గడపకు మన ప్రభుత్వం


కూడేరులో సమస్యలు తెలుసుకొంటున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పమిడిముక్కల: కూడేరు- ఐనపూరు ఆర్అండ్‌బీ రహదారి అభివృద్ధి చర్యలు తీసుకొంటానని ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ తెలిపారు. మండలంలోని ఐనపూరు, కూడేరు గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గ్రామస్తులు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బ్రోచర్లు అందజేశారు. గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కూడేరు అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎంపీడీఓ విఠల్‌పాల్, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, సర్పంచ్‌లు కొండా జయలక్ష్మి, వీర్ల నాగరాజు, ఎంపీటీసీ వీర్ల ఆదిశేషు, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, వైస్ ఎంపీపీ గంజాల సీతారామయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు తమ్మా అప్పిరెడ్డి, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, నియోజకవర్గ బూత్ కన్వీనర్ మారపాక మహేష్, గ్రామ పార్టీ కన్వీనర్ కొండా బసివిరెడ్డి, పార్టీ నాయకులు యేనుగ మస్తాన్‌రావు, కొణతం రాధా రమేష్ తదితరులు పాల్గొన్నారు.